గుంతకల్లులో మేడే వేడుకల్లో పాల్గొన్న సిఐటియు, సిపిఎం నాయకులు

అన్నింటా కార్మికు(మే)డే..!

◆ జిల్లాలో ఘనంగా మే డే వేడుకలు

◆ వాడవాడలా రెపరెపలాడిన ఎర్రజెండా

◆ కార్మికుల ప్రదర్శనలు

◆ పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలపై ఆగ్రహం

చమట చుక్కని చిందించి సమాజాభివృద్ధిలో ముందుండేది కార్మికుడే అని వామపక్ష, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా గురువారం నాడు మేడే వేడుకలు అన్ని ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సిఐటియు, అనంబంధ సంఘాలు, సిపిఎం కార్యాలయాల వద్ద సిపిఎం, సిఐటియు జెండాలను ఎగురవేశారు. జిల్లాలో 240 చోట్ల సిఐటియు జెండాలు, 100 చోట్ల సిపిఎం జెండాలను ఎగురవేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని మేడే సందర్భంగా నినదించారు. కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పికొట్టేందుకే ఐక్య పోరాటమే మార్గమని నాయకులు పిలుపునిచ్చారు.

అనంతపురం నగరంలో సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన చేస్తున్న కార్మికులు

లలిత కళాపరిషత్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న రాంభూపాల్

కార్మికుల హక్కుల సాధనకు పోరాడుదాం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుదామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ పిలుపునిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో గురువారం అనంతపురం నగరం కష్ణ కళామందిరం నుంచి కార్మికులు సిఐటియు జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం లలిత కళా పరిషత్‌లో బహిరంగ సభ నిర్వహించారు. బహిరంగ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్ హాజరై మాట్లాడారు. ఎనిమిది గంటల పనిదినాలతో పాటు అన్ని హక్కులను కార్మికులు పోరాడి సాధించుకున్నావే అని చెప్పారు. కార్మికుల హక్కులను నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాయాలని చూస్తున్నాయని చెప్పారు. అలాంటి వాటిని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలు ఉల్లంఘనలకు గురై పబ్లిక్, ప్రయివేటు రంగ సంస్థలు ఇంకా అదనపు విలువను దోపిడీ చేయడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. మోడీ అధికారంలోకి వచ్చినప్పటి ప్రజలకు కొనుగోలు శక్తి రోజుకు తగ్గిపోవడం, నిరుద్యోగం, శాంతి భద్రత సమస్య, ఆకలి చావులు రైతుల ఆత్మహత్యలు, వలసలు, పాటు కులం, మతం పేరుతో ప్రజల మధ్య ఐక్యత లేకుండా చేయడానికి ప్రతి సంఘటనను రాజకీయ ప్రయోజ నాలకు ఉపయోగించు కోవడం దురదష్టకరం అన్నారు. ఉగ్రవాదులు నలుగురు వ్యక్తులు పర్యాటకుల మీద అత్యంత పాసవికంగా పాలకులు జరిపి సంఘటనలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించాల్సింది పోయి రాజకీయ ప్రయోజనాలకు వాడుకునే పరిస్థితి ఈ సంఘటన చూశామన్నారు. దేశంలో సర్వమత సమ్మేళన కలిగినటువంటి లౌకిక దేశంలో బాధ్యతగా వ్యవహరించాల్సిన పాలకవర్గాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడడం సరైనది కాదన్నారు. దేశ రక్షణ, భద్రత కోసం మే 20వ తేదీర కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సిఐటియు నగర కార్యదర్శులు వెంకటనారాయణ, మత్తుజా, శ్రీనివాసులు, సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, నాయకులు అజామ్, ఎర్రిస్వామి, తిరుమలేష్, లక్ష్మీ నరసమ్మ, సుధాకర్, మసూద్, లతీఫ్, హాజీవలి, అది పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చేయొద్దు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

యుక్త వయస్సు రాకుండానే పిల్లలకు బాల్య వివాహాలు చేయడం ద్వారా భవిష్యత్తులో వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని ప్రభుత్వ వైద్యురాలు ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. గురువారం మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, లింగ నిర్ధారణపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే బాలికలకు వివాహం చేయాలన్నారు. లింగ నిర్ధారణ నేరమని, దీనిని ఎవరూ చేయించరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యాబోధకురాలు ఎస్.పర్వీన్, ఎఫ్‌డిపి నోడల్ ఆఫీసర్ డా॥విష్ణుమూర్తి, వీరారెడ్డి, సూపర్‌వైజర్ కేశవయ్య, హెల్త్ అసిస్టెంట్ రమేష్, రాజేంద్ర, పాల్గొన్నారు.

వైసిపి జిల్లా ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడిగా నీలం భాస్కర్

నీలం భాస్కర్

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

అనంతపురం జిల్లా ఎస్సీ విభాగం ఉపాధ్యక్షునిగా బుక్కరాయసముద్రం జడ్పిటిసి నీలం భాస్కర్ నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షులు వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి సూచన మేరకు నీలం భాస్కర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నీలం భాస్కర్ మాట్లాడుతూ వైసిపి అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌లో శ్రీచైతన్య విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-అనంతపురం

ఏప్రిల్ 29, 30 తేదీల్లో విజయవాడలో జరిగిన డాక్టర్ బిఎస్.రావు స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌లో శ్రీచైతన్య అనంతపురం జోన్ విద్యార్థులు సత్తా చాటి ట్రోఫీ కైవసం చేసుకున్నారని ఆ విద్యాసంస్థల ఎజిఎం సుబ్బారెడ్డి తెలిపారు. అనంతపురంలో గురువారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఎజిఎం మాట్లాడుతూ షటిల్ బ్యాడ్మింటన్ జూనియర్ బాయ్స్ విభాగంలో దేవేష్‌యాదవ్(6వ తరగతి, గుంతకల్లు) విన్నర్, జూనియర్ త్రోబాల్ గర్ల్స్ విభాగంలో అనంతపురం బ్రాంచి బాలికలు విన్నర్స్‌గా నిలిచారన్నారు. విజేత విద్యార్థులు, పిఇటి విజయ్‌ను ఎజిఎం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమం లో ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్స్, డీన్ లు, పీఈటీలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'పది' ప్రతిభావంతులకు విమానయానం

ప్రజాశక్తి-బెలుగుప్ప

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో 550కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఇఒ మల్లారెడ్డి గురువారం రాత్రి బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు విమానంలో తీసుకెళ్లారు. ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థినులు ఈశ్వరి, మధుశ్రీ, అర్చన, లావణ్యతో పాటు ఎంఇఒ స్వగ్రామైన ఎర్రగుడి గ్రామానికి చెందిన విద్యార్థిని ఇందు గుత్తి ప్రభుత్వ పాఠశాలలో 584 మార్కులు సాధించడంతో విమాన యాత్రకు తీసుకెళ్లారు. వారు గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ నుంచి కారులో బెంగళూరు వెళ్లి బెంగళూరు ఎయిర్‌పోర్టులో సాయంత్రం 6 గంటలకు విమానం ఎక్కి 7:15 గంటలకు హైదరాబాద్‌లో దిగారు. హైదరాబాద్‌లో కొన్ని ముఖ్యమైన ప్రదేశాలను చూసి రాత్రికి అనంతపురం చేరుకుంటారు.

విమానయాత్రకు వెళ్తున్న విద్యార్థులు

ఆత్మీయ సభ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంఇఎఫ్ నాయకులు

4న మాదిగ ఎమ్మెల్యేల ఆత్మీయ అభినందన సభ

ప్రజాశక్తి-తాడిపత్రి

అనంతపురం నగరంలోని మాసినేని గ్రాండ్ ఫంక్షన్ హాలులో ఈ నెల 4వ తేదీ మాదిగ ఉద్యోగుల సమాఖ్య(ఎంఇఎఫ్) ఆధ్వర్యంలో మాదిగ ఎమ్మెల్యేల ఆత్మీయ అభినందన సభ నిర్వహిస్తున్నట్లు ఎంఇఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవగుడి రంగయ్య తెలిపారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో గురువారం రంగయ్య అధ్యక్షతన మాదిగ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. బండారు శంకర్ మాట్లాడుతూ మడకశిర, శింగనమల, కోడుమూరు, నందికొట్కూరు నియోజకవర్గాల నుంచి ఎంఎస్.రాజు, బండారు శ్రావణిశ్రీ, బొగ్గుల దస్తగిరి, గిత్తా జయసూర్య తొలిసారిగా ఎమ్మెల్యేలైన సందర్భంగా వారిని అభినందిస్తూ సన్మానించనున్నట్లు తెలిపారు. గౌరవ అతిథులుగా ఎంఇఎఫ్ జాతీయ అధ్యక్షులు ఆచార్య చిలుమూరి శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు హాజరవుతారని తెలిపారు. కావున మాదిగ ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లికార్జున, ఎంఇఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంతరావు, జిల్లా గౌరవ సలహాదారు ఎం.కంబగిరిస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర, బి.ఓబులేసు, నగర ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, జిల్లా జాయింట్ సెక్రటరీ వీరయ్య, జిల్లా కార్యదర్శి ఓబన్న, తాడిపత్రి అధ్యక్షులు పసలూరు శ్రీహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నూరు, కోశాధికారి దొడ్డి కిరణ్ కుమార్, శివయ్య, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

జాబ్ కార్డున్న ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు - కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-రాప్తాడు

జిల్లాలో గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ తెలియజేశారు. రాప్తాడు మండలం ఎం.బండమీదపల్లి గ్రామంలో కలెక్టర్ గురువారం విస్తతంగా పర్యటించారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. గ్రామ పరిధిలోని లాలాసాహెబ్ పల్లి వద్దనున్న చెరువులో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పూడికతీత పనులను తనిఖీ చేశారు. రోజుకు ఎన్ని క్యూబిక్ మీటర్ల పనులు చేయగలుగుతున్నారు, మంచినీరు ఇస్తున్నారా, నీడ ఏర్పాటు చేశారా అన్న వివరాలను కూలీలతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు ఎక్కువ మంది కూలీలను తీసుకురావాలన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలీకి ఉపాధి పనులు కల్పించనున్నట్లు తెలియజేశారు. ఉపాధి పనులు చేసేటప్పుడు ఏవైనా ప్రమాదాలు జరిగితే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాలు తోడుగా ఉంటాయన్నారు. అనంతరం రైతు సాధిక్ వలీ తోటలో ఫారంపాండ్ నిర్మాణాన్ని కలెక్టర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. రైతు బి.గోవిందు నిర్మించుకున్న పశువుల షెడ్డును కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం గ్రామ చివరన ఏర్పాటు చేసిన పశువుల తొట్టెను తనిఖీ చేశారు. గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామస్తులతో మాట్లాడారు. స్వర్ణ ఆంధ్రప్రదేశ్ సాధించడంలో భాగంగా జిల్లాలోని గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా మార్చాలన్నారు. ఇందుకోసం గ్రామాల్లో గోశాలలు ఏర్పాటు, ఇంకుడు గుంతలు, ఫారంఫాండ్లు, పశువుల షెడ్లు, నీటి తొట్టెలు, బహువార్షిక పశు గ్రాస క్షేత్రం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బండమీద పల్లి నుంచి లాలాసాహెబ్ పల్లి వరకు తారు రోడ్డు నిర్మించాలని, ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, పలు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డ్వామా పీడీ సలీమ్ బాషా, డిపిఒ నాగరాజునాయుడు, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కల్యాణి, డిఎల్‌డిఒ లలితాబాయి, తహశీల్దార్ విజయ కుమారి, ఎంపిడిఒ విజయలక్ష్మి, సర్పంచి పద్మావతి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

అనంత వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న నూతన కమిటీ నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి : అనంత

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లా, మండల, మున్సిపల్ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నాయకులు, కార్యకర్తలకు సూచించారు. పార్టీలో వివిధ కమిటీల్లో పదవులు పొందిన నాయకులు గురువారం నగరంలోని అనంత నివాసంలో ఆయనను కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంత మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

అనంత వెంకట్రామిరెడ్డికి సన్మానం

వైఎస్ఆర్ అనుబంధ కార్మిక సంఘమైన వైయస్సార్ ట్రేడ్ యూనియన్ విభాగం కమిటీ నియమించిన సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని గురువారం సన్మానించారు. జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు కె ఓబిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాసినేని నరేష్‌తో పాటు నూతన కమిటీ సభ్యులు అనంతవెంకటరామిరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొర్రపాడు హుస్సేన్ పీరా, సంపంగి రామాంజనేయులు, రాజా రత్నమూర్తి పాల్గొన్నారు.

బిటిపి కుడికాలువలో నీటి పారుదలను కొనసాగించండి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

బిటిపి కుడికాలువలో నీటి పారుదలను కొద్దిరోజులు కొనసాగించాలని టిసి మెంబర్లు, రైతులు కోరుతున్నారు. ఈ మేరకు గురవారం మండలంలోని గుండిగానిపల్లి గ్రామంలో టిసి మెంబర్లు, రైతులు సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ గతేడాది డిసెంబర్ 28వ తేదీ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో రైతులు సమావేశమై రబీ పంటకు కుడి కాలువ క్రింద దాదాపు 1,725 ఎకరాలకు నీటి విడుదల విషయమై తీర్మానం చేశారన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 24వ తేదీ నాటికి సాగునీటి విడుదల కాలం ముగిసిందని, అయితే చాలామంది రైతులు పిల్ల కాలువలు తీసుకోవడం, ఇతర కారణాల వల్ల రైతులు వరినాట్లు ఆలస్యంగా వేశారన్నారు. పంట చేతికందే సమయంలో నీటిని నిలిపివేయకుండా మరికొద్ది రోజులు నీటిని విడుదల చేయాలని కోరుతూ ఇరిగేషన్ శాఖ ఏఈకి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో గుండిగానిపల్లి గ్రామ టిసి మెంబర్లు, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

తీర్మానం రాయిస్తున్న బిటిపి ప్రాజెక్టు కుడి కాలువ టిసి మెంబర్లు

నేడు కిషోర్ శుభమ్ ఏసీ కన్వెన్షన్ హాల్ ప్రారంభం

ప్రజాశక్తి అనంతపురం సిటీ

అనంతపురం నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డు భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా నూతనంగా నిర్మించిన కిషోర్ శుభమ్ ఏసీ కన్వెన్షన్ హాల్‌ను శుక్రవారం లాంఛనంగా ప్రారంభించనున్నట్లు జాలిబాయ్స్ ఫౌండర్ కిషోర్ తెలిపారు. రెండు దశాబ్దాలకుపైగా శుభకార్యాలలో వినోద భరిత వాతావరణాన్ని పంచిన జాలి బాయ్స్ ఇక నుంచి పూర్తిస్థాయి నిర్మాణాత్మకమైన వసతులతో కళ్యాణమండపాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. అన్నిరకాల ఫంక్షన్లకు అనువుగా అత్యాధునిక వసతులతో విశాలమైన పార్కింగ్ సౌకర్యంతో అందరికీ అందుబాటులో ఉండేలా తీర్చిదిద్దినట్లు తెలిపారు. మే 2వ తేదీ శుక్రవారం నాడు "కిషోర్ శుభమ్ కన్వెన్షన్ హాల్"ను ఉదయం 7-46 గంటలకు ప్రారంభిస్తున్న ట్లు చెప్పారు. కళ్యాణ మండపం నందు సెంట్రల్ ఎసి, 800 సీట్ల కెపాసిటీ, ఎసి డైనింగ్ హాల్, 15ఎసి గదులు, పెద్ద వేదికను అందుబాటులో ఉంచామన్నారు. మరిన్ని వివరాలకు సెల్: 9440464365, 8247648203, 99491245855 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

కిషోర్

పింఛను సొమ్ముతో డిజిటల్ అసిస్టెంట్ పరారీ

ప్రజాశక్తి-బెలుగుప్ప

బెళుగుప్ప-1 సచివాలయానికి చెందిన డిజిటల్ అసిస్టెంట్ ఉపేంద్ర ఎన్టీఆర్ భరోసా పింఛన్ సొమ్ముతో ఉడాయించారు. గురువారం నాడు 61 మంది లబ్ధిదారులకు పంచేందుకు రూ.2,76,000 తీసుకెళ్లాడు. ఇందులో కేవలం ముగ్గురికి పింఛన్లు అందించి మిగిలిన రూ.2,58,000 తీసుకుని ఉదయించాడు. సచివాలయం పరిధిలో పింఛన్లు పంపిణీ కాకపోవడంతో బెలుగుప్ప-1 డిస్టల్ అసిస్టెంట్ ఉపేంద్రపై ఎంపీడీవో లక్ష్మీనారాయణ, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఉపేంద్ర కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'ఊరి బడి'ని కాపాడుకుందాం : యుటిఎఫ్

అనంతపురం కలెక్టరేట్ : ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే స్ఫూర్తితో ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షించుకోవడం కోసం మన ఊరి బడిని కాపాడుకుందామని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య పిలుపునిచ్చారు. గురువారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో మేడే వేడుకుల ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యాలయం ఎదుట యుటిఎఫ్ జెండాను ఎగుర వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాకమునకు 117 జీవోను రద్దు చేసి పాఠశాలను పరిరక్షిస్తామని చెప్పి దానిని అమలు చేయడం లేదన్నారు. మోడల్ ప్రాథమిక పాఠశాలల పేరుతో ప్రాథమిక పాఠశాలలను విలీనం చేసి పాఠశాలల సంఖ్యను తగ్గించడం సరైన చర్య కాదన్నారు. ఒకవైపు ఒక పాఠశాలను కూడా మూసివేయమని చెబుతూనే మరోవైపు పాఠశాలలు విలీనం చేయడానికి యత్నిస్తోందన్నారు. ఈ చర్యలు పేద విద్యార్థులను ప్రభుత్వ విద్యకు దూరం చేయడమే అవుతుందన్నారు. మేడే సందర్భంగా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థికపరమైన బకాయిలన్నింటిని చెల్లించాలన్నారు. 12వ పిఆర్‌సి, 3 డిఏలు, రావాల్సిసిన రూ.25 వేల కోట్ల బకాయిలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్, నాగేంద్ర, కోటేశ్వరప్ప, వేణుగోపాల్ రెడ్డి, నాయకులు రమేష్, జిలాన్ భాష, వెంకటరాముడు, వీరేశ్వరాచారి, మునలప్ప, ఆదిశేషయ్య, పవన్ కుమార్, శేషప్ప పాల్గొన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడుదాం

సిఐటియు, సిపిఎం నాయకులు.. జిల్లా వ్యాప్తంగా ఘనంగా మే డే వేడుకలు

కళ్యాణదుర్గంలో సిఐటియు జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే వేడుకలు గురువారం నగరంలో ఘనంగా జరిగాయి. నగరంతో పాటు, రూరల్ మండల పరిధిలోని పలు కాలనీల్లో సిపిఎం జెండాలను ఎగుర వేశారు. సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ కార్మికుల సరైన సదుపాయాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయన్నారు. ధరలకు తగ్గట్టుగా కార్మికుల జీతాలను పెంచాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పని భారం తగ్గించాలని కోరారు. అసమానతలు లేని సమాజం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముత్తుజ, వెంకటనారాయణ, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్, వలీ, మసూద్, ఇర్ఫాన్, నగర కమిటీ సభ్యులు ఎన్టీఆర్ సీనా, జీవ, రాజు, వెంకటేష్, గఫూర్, వెంకట, లతీఫ్, లక్ష్మీనారాయణ, ఎర్రిస్వామి, లక్ష్మీదేవమ్మ, ఐద్వా నాయకురాలు చంద్రిక, అశ్విని కాలనీవాసులు శివ, చాంద్, మహేష్, ఇస్మాయిల్, బొట్టు రాజు, శంషాద్, హాజీ వలీ, శంకర, ఇక్బాల్, నాగేంద్రమ్మ, రాఘవ, రాముడు, మునలప్ప పాల్గొన్నారు.

అనంత కార్పొరేషన్ వద్ద

అనంతపురం కార్పొరేషన్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు నిర్వహించిన మేడే కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ హాజరయ్యారు. మేడే సిఐటియు జెండాను మున్సిపల్ కార్మికుడు నారప్ప ఆవిష్కరణ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్, వెంకటనారాయణ, ముర్తుజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ దేశాన్ని ముందుండి నడిపిస్తున్న కార్మికుల కృషి, కష్టాన్ని గుర్తించలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసేలా జీవితాల కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు చేస్తోందన్నారు. కార్మికుల హక్కులు కాలరాసే చర్యలను చేపడుతోందన్నారు. ఇలాంటి వాటిని ఐక్య పోరాటాలతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆరోగ్యం కోసం నిత్యం శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికుల ఆర్థికంగా అలమటిస్తున్న వారి న్యాయమైన సమస్యలు పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయన్నారు. ప్రభుత్వాలు పెట్టుబడిదారులు జపం మాని కార్మికుల కష్టాన్ని గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎన్టీఆర్ శీన, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, రెగ్యులర్ కార్మికుల నగర అధ్యక్షులు ముత్తరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రిస్వామి, తిరుమలేష్, ట్రెజరర్ లక్ష్మీనరసమ్మ, నగర ఉపాధ్యక్షులు శ్రీంద్ర కుమార్, మహిళా కన్వీనర్ వరలక్ష్మి, కమిటీ సభ్యులు నారాయణస్వామి, ప్రభాకర్, బంగ్లా రాఘవేంద్ర, ప్రసాద్, పెన్న శేఖర్, మరియమ్మ పాల్గొన్నారు.

మెడికల్ రెప్స్ ఆధ్వర్యంలో..

అనంతపురం కలెక్టరేట్ : మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను ఘనంగా నిర్వహించారు. గురువారం హెచ్ఎల్సి కాలనీలోని జిల్లా కార్యాలయంలో జెండాను ఎగుర వేసి నివాళులు అర్పించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర నాయకులు విశ్వనాథ్ ముఖ్య అతిథిగా హాజరై మేడే విశిష్టతను తెలియజేశారు. ఈ నెల 20 తేదీన నిర్వహిస్తున్న కార్మికుల సమ్మె జయప్రదం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ మెడికల్ రెప్స్ 11 డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శి నాయకులు రామాంజనేయులు, కదిరప్ప, మంజునాథ్, నరేంద్ర, కోశాధికారి విజయ్, కమిటీ సభ్యులు హాజరయ్యారు.

గుమ్మఘట్టలో సిఐటియు జెండాను ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు శివ

టిడిపి ఆధ్వర్యంలో మేడే వేడుకలు

అనంతపురం కలెక్టరేట్ : టిడిపి, టిఎన్టియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు అర్బన్ కార్యాలయంలో మేడే సందర్భంగా టిడిపి జెండాను ఎగురవేసి నివాళులు అర్పించారు. కార్మిక సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, ఉమ్మడి అభివృద్ధి కమిటీ సభ్యుడు గంగారాం, ఏపి పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల నరసింహులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, టిఎన్టియుసి అనుబంధ సంఘాల వారు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి.ఎర్రిస్వామి, వెంకటేశ్వర్, కార్పొరేటర్ బాలాంజనేయులు, కడియాల కొండన్న, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కష్ట కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : సిఐటియు మండల కార్యదర్శి సి.నాగేంద్ర ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాల రంగయ్య, సిఐటియు జిల్లా నాయకులు గోపాల్, జనవిజ్ఞాన వేదిక నాయకులు తిరుపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సిఐటియు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కుళ్లాయప్ప, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి.శివారెడ్డి, రైతుసంఘం మండల నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. రెడ్డిపల్లి గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు. రైతుసంఘం మండల కార్యదర్శి డి.శ్రీనివాసులు అధ్యక్షతన కేవీ.హనుమంతు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు వి.శివారెడ్డి, బి.వేణుగోపాల్, జి.క్రాంతి, వి.వెంకటేశులు, చిన్న ఆంజనేయులు పాల్గొన్నారు.

అనంతపురం టిడిపి అర్బన్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

తాడిపత్రి : ప్రపంచ కార్మిక 139వ దినోత్సవం (మే డే)ను గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మండలంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ శ్రమజీవులు 1927వ సంవత్సరం నుంచి మే డే జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనం పెంచాలని, విద్య, వైద్యం గురించి కార్మికులు అందించాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం మరోమారు పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరసింహారెడ్డి, ఉమాగౌడ్, హనుమంతరెడ్డి, రమాదేవి, మున్సిపల్ యూనియన్ నాయకులు వన్నూరప్ప, అంజి, జుబేర్, శ్రీరాములు, మాబాషా, అంగన్వాడీ నాయకురాలు శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి రూరల్ : మండలంలోని గన్నెవారిపల్లిలో సిఐటియు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు, హమాలీలు మే డేను ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికులు జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు హనుమంతరెడ్డి, మున్సిపల్ కార్మికులు అంజి, కార్మికులు సంధ్యాబాయ్, రామకృష్ణ, లక్ష్మీబాయి, కుళ్లాయమ్మ, విజయ బాయి, నారాయణమ్మ, సాలమ్మ, రవి, రమణ, రామంజి పాల్గొన్నారు.

అనంతపురం : అనంతపురం నగరంలోని రెండో రోడ్డులో ఉన్న వైసిపి జిల్లా కార్యాలయంలో గురువారం ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐఎంఎల్ డిపో కార్యాలయంలో..

రూరల్ మండలంలోని తడకలేరు వద్ద ఉన్న ఐఎంఎల్ డిపో కార్యాలయంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎపి స్టేట్ బెవరేజెస్ హమాలీ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు బాలరంగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి మోహనరెడ్డి, అధ్యక్షులు తిరుపాలు, కోశాధికారి నాగార్జున, మారుతి ప్రసాదరెడ్డి, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

తడకలేరు వద్ద ఉన్న ఐఎంఎల్ డిపో కార్యాల యంలో సిఐటియు జెండాను ఆవిష్కరించిన నాయకులు

ఉరవకొండ : పట్టణంలోని సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరించారు. కార్యాలయం నుంచి ప్రధాన రహదారి గుండా పాత బస్టాండ్‌లోని హమాలీ ఆఫీస్ వరకూ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, జిల్లా నాయకులు పెద్దముష్టూరు వెంకటేశులు, రైతు సంఘం నాయకులు జ్ఞానమూర్తి, వ్యకాసం నాయకులు సిద్ధప్ప, రవి, వీరాంజనేయులు, సిఐటియు గ్రామపంచాయతీ కార్మికులు లేపాక్షి, రవి, రామాంజనమ్మ, రంగమ్మ, హమాలీ యూనియన్ నాయకులు గోపాల్, రామకృష్ణ, నాగేంద్ర, కేశవరాజు, కార్మికులు పాల్గొన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు వెంకటేశులు ఆధ్వర్యంలో మండలంలోని పెద్దముష్టూరు గ్రామ పొలాల్లో ఉపాధి హామీ పని ప్రదేశం వద్ద కూలీలతో కలిసి ఎర్రజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు మధు, సిద్ధార్థ, జయమ్మ, తులశమ్మ, లక్ష్మీదేవి, వెన్నెల, పాల్గొన్నారు. వజ్రకరూరుతో పాటు మండలంలోని కమలపాడు గ్రామంలో సిఐటియు, హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో మే డే ఘనంగా ఆవులు బుసి అధ్యక్షతన జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా సిపిఎం మండల కన్వీనర్ విరూపాక్షి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెంజిమెన్, రైతు సంఘం మండల అధ్యక్షులు ఓబుళపతి, కార్యదర్శి చాబాల సుధాకర్, రంగమ్మ, సుధాకర్, చంద్రశేఖర్, షేక్షావలి, ఎర్రస్వామి, ప్రకాష్, చిన్నఅంజి, మాబాషా, వెంకటేష్ పాల్గొన్నారు. విడపనకల్లుతో పాటు కరకముక్కలలో ఎర్ర జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎ.రంగారెడ్డి, హమాలీ నాయకులు సురేష్, బంగారప్ప, పరంధామ, ఉలిగన్న, నాగరాజు, లింగన్న పాల్గొన్నారు.

గుంతకల్లు : పట్టణంలో 15 ప్రాంతాల్లో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. కొత్త బస్టాండ్ నుంచి ప్రధాన రహదారుల మీదుగా గాంధీ సర్కిల్ వరకూ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్‌వి.నాయుడు, సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, మారుతి ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ హాజరయ్యారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.నరసయ్య, ఎస్‌కెఎం బాషా, అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు రేష్మ, గంగ, యుటిఎఫ్ నాయకులు రాఘవ, తిమ్మప్ప, జగదీష్, కసాపురం రమేష్, వైటిసి రమేష్, ఉలిగప్ప, జాకీర్, చంద్ర, ఓబులేసు, రాము నాయక్, షాషా, ఆటో యూనియన్ నాయకులు హరి, లోకు, ధనుంజయ, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

యాడికి : మండలంలోని రాయలచెరువు గ్రామంలో సివిల్ సప్లయ్ గోడౌన్ వద్ద కార్మికులు మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి రమాదేవి హాజరయ్యారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బషీర్ అహమ్మద్, నాయకులు పెద్దన్న, మోహన్, అంగన్వాడీ సెక్టార్ లీడర్ పార్వతి, హమాలీ యూనియన్ లీడర్ పెద్దిరాజు, హమాలీ లు హనుమంతు, శ్రీనివాసులు, పుల్లయ్య, బాలాంజి, జయప్ప, నరసింహ, హరి, మధు, రమేష్ పాల్గొన్నారు

రాప్తాడు : రాప్తాడులో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో లక్ష్మన్న అధ్యక్షతన మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షు లు టి.రామాంజనేయులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బ్రహ్మయ్య, హమాలీలు, సుబ్బారావు, మల్లేష్, మధు, ప్రకాష్, నారాయణస్వామి, అమర పాల్గొన్నారు

శింగనమల : సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మండలంలోని తరిమెల, నిదనవాడ, రాచేపల్లి, ఆనందరావుపేట, సలకంచెరువు, ఉల్లికల్లు, చిన్నమట్లగొంది, శింగనమల గ్రామాల్లో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. శింగనమలలో సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ మెంబర్ నాగరాజు, సూర్యప్రకాష్, కొండారెడ్డి, రామాంజనేయులు, మేకల పెద్దన్న, శ్రీనివా సులు, ఓబిరెడ్డి, లక్ష్మీపతి, హరిదాసు, సుంకన్న, కుళ్లాయిస్వామి, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, నాగేంద్ర, కుళ్లాయప్ప, విఒఎ మురళి, చిన్నగంపన్న, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, లక్ష్మన్న, రాజు, శివ, నాగరాజు, నాగేష్, రామంజి, చిన్న నాగరాజు, రమణ, ఓబులేష్, శ్రీనివాసులు, వరలక్ష్మి, పెద్దన్న, ఆది, మునెప్ప, కేశన్న, నల్లప్ప, ఆదెన్న పాల్గొన్నారు..

బొమ్మనహాల్ : మండలంలోని బొమ్మనహాల్, దేవగిరి, ఉద్దేహాల్ గ్రామాల్లో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మే డే ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షు రాలు నాగమణి జెండాను ఆవిష్కరించారు. కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఓబులేసు, శ్రీనివాసులు, వన్నూరుస్వామి, రాముడు, దేవేంద్ర, చంద్ర, తదిత రులు పాల్గొన్నారు

రాయదుర్గం : పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం, ఎంపిడిఒ కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున అధ్యక్షతన మే డే ఘనంగా నిర్వహించారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరై సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని, పని భారం తగ్గించాలని కార్మికులకు అండగా ఉండాలని కోరారు. లేనిచో కార్మికులందరూ ఏకమై పోరాటానికి సిద్ధమవుతారని హెచ్చరించారు. అనంతరం అనారోగ్యంతో మరణించిన పారిశుధ్య కార్మికుని కుటుంబానికి మున్సిపల్ కార్మికుల ఒక రోజు వేతనం రూ. 10వేలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో సిఐటియు జెండాను ఆవిష్కరించిన సిఐటియు నాయకులు

పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద ఎపి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఈయూ గౌరవాధ్యక్షులు పసుపులేటి రాజు, ఎఐటియుసి నాయకుడు నాగార్జున హాజరయ్యారు. కార్యక్రమంలో కొట్రేష్ అంజి, ఈయూ చీఫ్ అడ్వైజర్ శ్రీరాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఎస్.వలి, సెక్రటరీ రామలింగ, కోశాధికారి కెటి.రెడ్డి, మురళి, ఉమాపతి, సరళ, వసంత, మునాఫ్, జగదీష్, ఆదినారాయణ, శ్రీకాంత్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, సంజీవులు పాల్గొన్నారు.

గుమ్మగట్ట : గుమ్మఘట్టలో సిఐటియు అనుబంధ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు చంద్రకళ అధ్యక్షతన నిర్వహించిన మే డే వేడుకల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకురాళ్లు మంజుల, వాణి, రాధా, సరోజ, అరుణ, ప్రియాంక, మారెక్క, సావిత్రి, సుశీలమ్మ, కామాక్షి, మంజుల, మరియమ్మ, అనసూయ, శ్వేత, కవిత, ఆశా వర్కర్లు భాగ్యమ్మ, వేదవతి, పార్వతిబాయ్, సిరివెన్నెల, వేగమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.

పుట్లూరు : పుట్లూరులో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సూరి, సిఐటియు నాయకులు వెంకట్‌చౌదరి, బి.భాస్కర్‌రెడ్డి, టి.పెద్దయ్య, వి.కుళ్లాయప్ప, పెద్దయ్య, నాగభూషణం, ఆదినారాయణ, రామాంజులురెడ్డి, కార్మికులు నాగేష్, రామంజి, ఎల్లప్ప, ఆంజనేయులు, శివ, రాజా పాల్గొన్నారు

ఆత్మకూరు : సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి సిపిఎం స్థూపం వరకూ ర్యాలీ నిర్వహించి జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కేక్ కట్ చేసి పలువురికి పంచి పెట్టారు. అలాగే భగత్‌సింగ్ కాలనీ, సత్యసాయి పంప్ హౌస్, తలుపూరు, వడ్డిపల్లిలో మే డే ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు సావిత్రమ్మ హాజరయ్యారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శివశంకర్, రైతు సంఘం మండల కార్యదర్శి రాము, సిఐ టియు జిల్లా కార్యవర్గ సభ్యురాలు జయమ్మ, ఆవాజ్ మండల నాయకులు వలి, వెంకటమ్మ, సరస్వతి, శ్రీసత్యసాయి వాటర్ సప్లై వర్కర్స్ శ్రీరాములు, రమేష్‌రెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

నార్పల : స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద వామపక్షాలు, సిఐటియు, రైతు సంఘం, కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు నాయకులు బాలాజీ, గోపాల్, బాలాజీనాయక్, ఎర్రినాగప్ప, శ్రీరంగడు, హరి, నారాయణస్వామి, రాము, సిపిఐ మండల కార్యదర్శి సాకే.గంగాధర్, నాగరాజు, సుధాకర్, వ్యకాసం మండల కార్యదర్శి పెద్దయ్య, నారాయణప్ప, అల్తాఫ్, సుందరమ్మ, శంకర్, సూరి, చలపతి, రాజు, రాముడు, పంచాయతీ కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు..

పెద్దపప్పూరు : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సిపిఐ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం అధ్యక్షతన ముఖ్యఅతిథి టి.ఆదినారాయణ ఎర్రజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తలారి రామకృష్ణ, దుబ్బల నారాయణ, తలారి నాగప్ప, నాగముణి, ఆటో పురుషోత్తం, చంద్రశేఖర్, మత్తే వలి పాల్గొన్నారు.

పామిడి : పట్టణంలోని సిపిఎం కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మాబు ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద హమాలీ యూనియన్ కార్యదర్శి నాగేంద్ర, సత్యసాయి వాటర్ ప్లాంట్ వద్ద జోసఫ్, గ్రామపంచాయతీ కార్యాలయం ప్రధాన గేటు ముందు పంచాయతీ కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో మే డే ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపిడిఒ తేజోష్ణ, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, నాగేంద్ర హాజరయ్యారు. సిపిఎం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం జనసేన పార్టీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్, ముత్యాలు, శివ, శంకర్, నాగరాజు, ఆది, బాషా, పెద్దయ్య, భవన నిర్మాణ కార్మికులు దస్తగిరి, రాజు, దిలీప్, శంకర్, పంచాయతీ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

తాడిపత్రిలో మే డే వేడుకల్లో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, తదితరులు

గుత్తి : ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) అనుబంధ సంస్థలు పారిశుధ్య కార్మికుల సంఘం, ఇంజినీరింగ్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన జెండాను పారిశుధ్య కార్మికుడు సుధాకర్ ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ నుంచి గాంధీ కూడలి వరకూ ప్రదర్శన చేపట్టారు. అక్కడ భవన నిర్మాణ కార్మికురాలు ఎల్లమ్మ జెండాను ఎగరవేశారు. ముఖ్యఅతిథిగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం హాజరయ్యారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వి.నిర్మల, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి ఎం.మల్లేష్, రైతు సంఘం నాయకుడు బి.రామకృష్ణ, ఐద్వా మండల కార్యదర్శి ఎన్.రేణుక, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, రామేశ్వరి, రేవతి, కవిత, శోభసరోజ, పారిశుధ్య కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.సూర్యనారాయణ, ఎన్.రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు కె.మహేష్, సహాయ కార్యదర్శి టి.సుంకన్న, కోశాధికారి కె.బాలరంగన్న, నాయకులు బేడల నాగేంద్ర, కె.ఆంజనేయులు, ఈశ్వరయ్య, ఇంజినీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు ఎస్.రాజా, నాయకులు, నరసింహా, శేఖర్, రైల్వే కార్మిక సంఘం నేత మురళి పాల్గొన్నారు.

ఆత్మకూరులో ర్యాలీలో పాల్గొన్న ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, తదితరులు

కళ్యాణదుర్గం రూరల్ : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకల్లో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ వంశీకృష్ణ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్, రంగనాథ్, ఎస్ఎఫ్ఐ నాయకులు భవిత్, పరమేష్, కార్మికులు పాల్గొన్నారు. టి సర్కిల్ వద్ద సిఐటియు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.

పెద్దవడుగూరు : మండలంలోని క్రిష్టిపాడు, పెద్దవడుగూరులో సిపిఎం ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి దస్తగిరి, సహాయ కార్యదర్శి మదిలేటి, కృష్ణనారాయణ, రైతుసంఘం అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, సిఐటియు నాయకురాలు నాగరాణి హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు ఆదినారాయణ, రంగస్వామి, సుధీర్‌రెడ్డి, ఆదినారాయణ, మల్లికార్జున, లక్ష్మీనారాయణ, రామాంజనేయులు పాల్గొన్నారు.

కణేకల్లు : స్థానిక భగత్‌సింగ్ ఆటో స్టాండ్‌లో ఆటో యూనియన్ నాయకులు టి.అయూబ్ ఆధ్వర్యంలో మే డే ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సిఐటియు జిల్లా సభ్యులు నాగరాజు, మండల కార్యదర్శి కోరి నాగరాజ, ఆటో డ్రైవర్స్ నూర్‌బాషా, సుభాన్, ఎల్లప్ప, చిక్కన్న, రెహమాన్, అబ్దుల్ పాల్గొన్నారు. 5వ అంగన్వాడీ కేంద్రం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కార్యకర్తలు గాయత్రి, హసీనా, రజియా, రాధిక, రత్నమ్మ, లత పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : స్థానిక పంచాయతీ కార్యాలయంలో సిఐటియు, మండల అంగన్వాడీ వర్కర్ల ఆధ్వర్యంలో మే డే ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఐసిడిఎస్ ప్రాజెక్టు లీడర్ తిప్పేరమ్మ జెండా ఆవిష్కరించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తిప్పేరమ్మ, సత్యమ్మ, సుజాత, వరలక్ష్మి, త్రివేణి, ఎర్రమ్మ, నాగమణి, బషీర, ఎస్ఆర్‌పి కార్మికులు వన్నూరాస్వామి, బీమా, రమేష్, తిప్పేస్వామి, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బెళుగుప్ప : స్థానిక హమాలీ కార్యాలయం వద్ద యుటిఎఫ్ జిల్లా నాయకులు ఈశ్వరయ్య సిఐటియు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్.రాయుడు, నాయకులు పాల్గొన్నారు. ఆవులెన్న గ్రామంలో సర్పంచి రామ్మోహన్‌చౌదరి ఉపాధి కూలీలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బికె.భీమన్న, హమాలీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బిఎస్.మారెన్న, వై.మల్లికార్జున, నాయకులు చిన్నపాతన్న, వెంకటేశులు, తిప్పయ్య, జి.పెన్నోబులేష్, వై.మురళి, బిఎస్ ఓబులేసు, చిన్న వన్నూరు స్వామి పాల్గొన్నారు.

గార్లదిన్నె : గార్లదిన్నెలో సిఐటియు ఆధ్వర్యంలో సిపిఎం మండల కార్యదర్శి చెన్నారెడ్డి అధ్యక్షతన మే డే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియ కార్మికులు ఓబులేసు, రామాంజనేయులు, బాలు, శ్రీనివాసులు, నరేష్, అన్వర్‌బాషా, రాముడు, ఎడబ్ల్యుడబ్ల్యు వర్కర్స్ విజయలక్ష్మి, ప్రణీత, అన్నమ్మ, జుబేదా బేగం పాల్గొన్నారు.

అనంతపురంలో వైసిపి కార్యాలయం జెండాను ఆవిష్కరిస్తున్న అనంత వెంకట్రామిరెడ్డి

ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-ఉరవకొండ

ఆర్‌డిటి సంస్థకు సంబంధించి ఎఫ్‌సిఆర్ఎ ఖాతాను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పునరుద్ధరిం చాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు నందు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పట్టణంలోని ఐటిఐ కళాశాల ప్రాంగణంలో ప్ల కార్డుల ప్రదర్శన చేపట్టారు. నందు మాట్లాడుతూ ఆర్‌డిటి సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్య, వైద్యం, క్రీడలు, వ్యవసాయం, తదితర రంగాల్లో పేదలకు విశేష సేవలు అందిస్తుందన్నారు. అలాంటి సంస్థకు కేంద్రం విదేశీ నిధులను అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్రంతో చర్చించి ఆర్‌డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఎను రెన్యువల్ చేసేలా చర్యలు తీసుకోవాలని, లేనిచో ఉద్యమాల ద్వారా ఆర్‌డిటి సంస్థ కాపాడుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తరుణ్, మండల నాయకులు ఎర్రిస్వామి, విజయ్, అనిల్, కృష్ణ, వంశీ, శివ, అశోక్, తేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్షులు నందు, నాయకులు

జగన్‌ను కలిసిన సత్యనారాయణరెడ్డి

ప్రజాశక్తి-నార్పల

వైసిపి అధినేత జగన్‌ను ఆ పార్టీ సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి, శింగనమల నియోజకవర్గం సమన్వయకర్తగా నియమితులైన డాక్టర్ సాకే శైలజానాథ్ తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, సమస్యలు, పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు.



జగన్‌ను కలిసిన శైలజానాథ్, సత్యనారాయణరెడ్డి

వైఎస్‌ఆర్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షునిగా రాజారత్నం

అనంతపురం : వైఎస్‌ఆర్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షునిగా రాజారత్నం నియమితులయ్యారు. గతంలో ఈయన కార్మిక సంఘాల్లో పని చేసి జిల్లాలో పేద రైతులకు భూములు పంచారు. నగరంలో నివాస గృహాలు లేని పేద కుటుంబాల ప్రభుత్వం నుంచి ఇళ్ల స్థలాలు ఇప్పించారు. ఈయన చేసిన సేవలు, పోరాటాలను గుర్తించి ఈ పదవికి ఎన్నిక చేశారు. ఈ పదవి దక్కడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, ట్రేడ్ యూనియన్ కమిటీ జిల్లా అధ్యక్షునికి రాజారత్నం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తరపున కార్మికుల కోసం పోరాడుతానని తెలిపారు.



మురళికి డాక్టరేట్

అనంతపురం : జిల్లాలో చేనేత కార్మికుల జీవితాలపై అధ్యయనం చేసిన యోగి వేమన యూనివర్శిటీ వాణిజ్య శాస్త్ర విభాగం రీసెర్చ్ స్కాలర్ ఎం.మురళికి డాక్టరేట్(పిహెచ్‌డి) లభించింది. 'ఎపి లోని అనంతపురం జిల్లాలో చేనేత కార్మి కుల సంక్లిష్టత, సవాళ్ల అన్వేషణ' అంశంపై వాణిజ్యశాస్త్రశాఖ ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి పర్యవేక్షణలో మురళి పరిశోధన పూర్తి చేసి వర్సిటీలో సమర్పించారు. నిపుణుల బృందం అధ్యయనం చేసి సూచించిన మేరకు మురళికి వైవియు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కెఎస్‌వి.కృష్ణారావు డాక్టరేట్ ప్రకటించారు. మురళి విద్యా పరిశోధనలకు ఎంతో కృషి చేశారు. ఆయన ప్రస్తుతం నగరంలోని ఎస్‌ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకు డిగా పని చేస్తున్నారు. మురళికి డాక్టరేట్ రావడం పట్ల కళాశాల కరస్పాండెంట్ పిఎల్ఎన్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ నిర్మలమ్మ, ప్రిన్సిపల్ డాక్టర్ సరిత, ఆరిఫ్‌బాషా, డాక్టర్ రామకృష్ణ, అధ్యాపకులు, సహచర స్కాలర్లు హర్షం వ్యక్తం చేశారు.

డాక్టరేట్ అందుకుంటున్న ఎం.మురళి

26 మంది పేకాట జూదరులు అరెస్టు..?

నార్పల : మండలంలోని గూగూడు గ్రామం వద్ద నిర్వహిస్తున్న పేకాటస్థావరంపై గురువారం అనంత పురం స్పెషల్ పార్టీ పోలీసులు మెరుపు దాడులు చేసి 26 మంది జూదరులను అదుపులోకి తీసుకొని, భారీ మొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. అందిన సమాచారం మేరకు పోలీసులు మెరుపుదాడి చేసినట్లు తెలుస్తోంది. పట్టుబడిన జూదరులంతా కడప జిల్లా వాసులని తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సింది.

మామిడిచెట్ల నరికివేతలో ఇద్దరు అరెస్టు

వివాహేతర సంబంధం నేపథ్యమే ఘటనకు కారణం

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

మండలంలోని చిత్రచేడు గ్రామంలో మామిడి చెట్ల నరికివేత ఘటనను పోలీసులు చేధించారు. అక్రమ సంబంధం నేపథ్యంలో మందలించారన్న కోపంతో ఓ వ్యక్తి మరో వ్యక్తితో కలిసి చెట్లను నరికివేశాడు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ ఆంజినేయులు విలేకరులకు వెల్లడించారు. గత నెల 17వ తేదీ చిత్రచేడు గ్రామంలో సన్న నారాయణ అతని బంధువులకు చెందిన 105 మామిడి చెట్లను నరికివేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సిఐ రామసుబ్బయ్య, ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా అనుమానితులుగా ఉన్న చిత్రచేడు గ్రామానికి చెందిన కమ్మన్న గారి రమేష్ అలియాస్ ఎ.భగవంత, వీరన్నపల్లికి చెందిన చింతాకు శంకర్‌లనులను గురువారం నాడు అరెస్టు చేశారు. వారిని విచారించగా చెట్లను నరికివేసింది వారేనని ఒప్పుకున్నారు. మామిడి చెట్ల నరికివేత బాధితుల్లో ఒకరి బంధువైన మహిళతో కమ్మన్న గారి రమేష్ అక్రమసంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ విషయంలో ఫిర్యాదుదారులు రమేష్‌ను మందలించారు. దీన్ని మనసులో పెట్టుకున్న అతను తనకు పరిచయం ఉన్న చింతాకు శంకరతో కలిసి గత ఆరు నెలల నుంచి ఫిర్యాది, వారి బంధువులను ఎలాగైనా నష్టపరచాలని ఉద్దేశంతో పలు కుట్రలు చేశారు. ఓ వ్యక్తిని చంపాలని కూడా పథకం రచించారు. అయితే అది సఫలం కాలేదు. ఎలాగైనా కక్ష తీర్చుకోవాలన్న ఉద్దేశంతో గడ్డివామును తగులబెట్టారు. మరోసారి స్టార్టర్ పెట్టె దొంగలించారు. ఇదే విధంగా వారికి మరింత నష్టం చేయాలన్న ఉద్దేశంతో ఈనెల 17వ తేదీన నిందితులు ఇద్దరూ కలిసి కొడవలితో మామిడి చెట్లను నరికివేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు రమేష్, శంకరలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎన్‌సిసి క్యాడెట్లతో ముఖాముఖి

ప్రజాశక్తి-అనంతపురం

ఎన్‌సిసి యువత జీవితాన్ని మారుస్తుందని కర్నూలు గ్రూప్ ఎన్‌సిసి గ్రూప్ కమాండర్ కల్నల్ అలోక్ త్రిపాఠి తెలిపారు. నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపల్ డాక్టర్ పి.పద్మశ్రీ అధ్యక్షతన కల్నల్ అలోక్ త్రిపాఠి ఎన్‌సిసి క్యాడెట్స్‌తో ముఖాముఖి నిర్వహించారు. ఆయన క్యాడెట్లకు క్రమశిక్షణ, నాయకత్వం, జాతీయసేవపై తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు. సమాజ సేవ, అడ్వెంచర్ శిక్షణ, జాతీయ సమైక్యత శిబిరాల్లో పాల్గొన్న క్యాడెట్లను అభినందించారు. క్యాడెట్ల సందేహాలను నివృత్తి చేశారు. సైన్యంలో ఉద్యోగావకాశాలు, సర్టిఫికెట్ ప్రయోజనాలు, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కల్నల్ ఎల్‌డి రోడ్రిగ్స్, కల్నల్ ఎంఎస్ కులకర్ణి, ఎన్‌సిసి అధికారులు డాక్టర్ ఎం.రామాంజనేయులు, జి.చిన్న వెంకటమ్మ, డాక్టర్ హెచ్.నహదేవుడు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇఎస్.అహ్మద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ స్టేషన్, చెక్‌పోస్ట్ తనిఖీ

ప్రజాశక్తి-ఉరవకొండ

ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, ఆఫీసర్ రామ్మోహన్‌రెడ్డి గురువారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించి ఎక్సైజ్ కేసులపై సమీక్షించారు. నాటుసారాను పూర్తిగా అరికట్టాలని, సరిహద్దు ప్రాంతంలో పటిష్ట నిఘా ఉంచి కర్నాటక నుంచి మద్యం అక్రమ రవాణాను నిరోధించాలని ఆదేశించారు. అనంతరం విడపనకల్లు ఎక్సైజ్ చెక్‌పోస్టును తనిఖీ చేశారు. కర్నాటక నుంచి వచ్చే వాహనాలను పక్కాగా తనిఖీ చేస్తూ మద్యం అక్రమ రవాణాను నిరోధించాలని ఆదేశించారు. వారి వెంట ఆఫీసర్లు జయనాథరెడ్డి, రవిచంద్ర, ఎస్ఐ పోతులయ్య ఉన్నారు.

సమగ్ర కార్యాచరణ ప్రణాళికకై సర్వే

ప్రజాశక్తి-రాయదుర్గం

మున్సిపాలిటీకి 'ముఖ్యమంత్రి అభయం' కింద రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలకు మంజూరైన రూ. 50 కోట్ల పనులకు సంబంధించి ఎస్‌జిఎస్ కన్సల్టెన్సీ వారు చేపట్టిన సర్వే పనులను గురువారం పట్టణ శివారులోని పైతోట వద్ద తనిఖీ చేశారు. వారం లోపు సర్వే మొత్తం పూర్తి చేసి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, డిఈఈ రవిప్రకాష్‌నాయుడు కన్సల్టెన్సీ అధికారులకు సూచించారు. నీటి శుద్ధి ప్రయోగశాల కోసం నూతనంగా తెప్పించిన యంత్ర సామగ్రిని తనిఖీ చేశారు. ప్రతి రోజూ నీటి శుద్ధి ప్రయోగం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట అసిస్టెంట్ ఇంజినీర్లు నరసింహులు, ప్రతాప్, కన్సల్టెన్సీ సిబ్బంది ఉన్నారు.

సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శన

ప్రజాశక్తి-పామిడి

మండలంలోని వంకరాజుకాలవ గ్రామంలో పామిడి స్వరరాగ నాటక కళా సమితి ఉచిత శిక్షణాలయం ఆధ్వర్యంలో 'సత్యహరిశ్చంద్ర' పౌరాణిక నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు. రంగస్థలం పౌరాణిక నాటకాలు అంతరించిపోకుండా, నిరుపేద కళాకారులను ఆదుకునే నిమిత్తం ప్రభుత్వం తెలుగు భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పౌరాణిక నాటకాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా వంకరాజుకాలవలో ప్రదర్శించిన నాటకంలో ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.దేవరాజు, నరహరి, ఆంథోని, నారాయణరెడ్డి, మస్తాన్, వన్నూరప్ప, అనిత కుమారి, నాగవేణి తమ మధుర గానంతో పాటు పోటీపడి నటనా చాతుర్యం కనబరిచారు. రాముడు, సుబ్రహ్మణ్యం, ఎంపిటిసి సుబ్బారెడ్డి, దేవరాజు, నారాయణరెడ్డిలను సన్మానించారు.

పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నార్పల : ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా గురువారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మండ లంలోని వెంకటంపల్లి గ్రామంలో పింఛనుదారులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని పలువురు వృద్ధులు, మహిళలను కలిసి ఆప్యాయంగా పలకరించారు. ఆమె వెంట ఎంపిడిఒ భాస్కర్, ఈఓఆర్డీ శైలజారాణి, టిడిపి నాయకులు ఆకుల ఆంజనేయులు, ఆకుల విజయకుమార్, పసుపుల శ్రీరామిరెడ్డి, జిసి బాబు, రాఘవనాయుడు, వెంకటేశ్వరనాయుడు, సర్పంచి లక్ష్మీదేవి, జాఫర్, నర్సింహులు, సాయి ఉన్నారు.

వెంకటంపల్లిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

వీరశైవులు బసవతత్వం పాటించాలి

గవిమఠం పీఠాధిపతి చెన్నబసవ రాజేంద్రమహాస్వాములు

ప్రజాశక్తి-ఉరవకొండ

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న స్వామీజీ

వీరశైవులు బసవతత్వాన్ని పాటించాలని గవిమఠం పీఠాధిపతి చెన్నబసవ రాజేంద్ర మహా స్వాములు సూచించారు. పట్టణంలో గురువారం నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం ఆధ్వర్యంలో బసవ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. గవి మఠం పీఠాధిపతి చెన్న బసవ రాజేంద్ర మహాస్వాములు, ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్రమహాస్వాములు ముఖ్య అతిథులుగా హాజరై బసవ తత్వాన్ని బోధించారు. ముందుగా గుంతకల్లు రోడ్డులోని ఎదురు బసవన్న గుడి వద్ద ఉత్తరాధికారి, పాల్తూరు కల్లుహొళేమఠం చెన్నవీరశివాచార్యస్వామి బైక్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం బసవేశ్వరుని భారీ చిత్రపటాన్ని మేళతాళాలు, భాజాభజంత్రీల మధ్య టవర్ క్లాక్, గవి మఠం మీదుగా వీరశైవ కళ్యాణ మండపం వరకూ ఊరేగించారు. ఊరేగింపులో మహిళలు కళశాలతో పాల్గొన్నారు. అనంతరం వీరశైవ కళ్యాణమండపంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన వీరశైవ విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉగ్రదాడి మృతులకు నిమిషం పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. చివరగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో సిబి చిన్న గౌస్, అఖిల భారత వీరశైవ రాష్ట్ర నాయకులు పాల్తూరు శిఖరగౌడ్, భీమారెడ్డి, దేశాయ్ గంగాధర్, నిరంజన్‌గౌడ్, బొజ్జప్ప, మఠం నందిని, దేశాయ్‌వీరేష్, జయేంద్రరెడ్డి, బసవరాజుస్వామి, వీరేష్‌స్వామి, సత్యనారాయణ, చంద్రమౌళి, ప్రసాద్, టీచర్ లోకేష్, రుషేంద్ర, టీచర్ రాజేష్, వీరశైవ సమాజ పెద్దలు పాల్గొన్నారు.

నల్లాని రాజేశ్వరి సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-అనంతపురము

విద్యావేత్త, సామాజిక కార్యకర్త, రచయిత్రి, కవయిత్రి, కాలమిస్ట్ నల్లాని రాజేశ్వరి సేవలు స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. ఆమె జన్మదినం సందర్భంగా అభిమానులు గురువారం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అలాగే అన్నదానం చేశారు. వారు మాట్లాడుతూ జిల్లా బాలల సంక్షేమ సమితి(సిడబ్ల్యుసి) ఛైర్‌పర్సన్‌గా నల్లాని రాజేశ్వరి విశేష సేవలందించారని తెలిపారు. ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సిఈఓ గుత్తా హరిసర్వోత్తమ నాయుడు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ముఖ్యఅతిథిగా శ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ నారాయణ, విశిష్ట అతిథులుగా హైకోర్టు న్యాయవాది, బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు సాకే నరేష్, విద్యావేత్త, రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షులు గొర్తి వెంకటస్వామి, సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్, సాయి ట్రస్ట్ సేవకులు నారాయణ, రాఘవేంద్ర పాల్గొన్నారు.

డిసిఎంఎస్ ఛైర్మన్‌కు శుభాకాంక్షలు

డిసిఎంఎస్ ఛైర్మన్ నెట్టెం వెంకటేష్‌ను సన్మానిస్తున్న స్వరూప దంపతులు

అనంతపురం : డిసిఎంఎస్ నూతన ఛైర్మన్‌గా నియమితులైన నెట్టెం వెంకటేష్‌ను గురువారం మాజీ మేయర్ మదమంచి స్వరూప, వెంకటేష్ దంపతులు కనగానపల్లిలోని నెట్టెం ఇంటిలో మర్యాద పూర్వకంగా కలిశారు. వారు నెట్టెం వెంకటేష్‌ను పూలమాల, శాలువాతో సన్మానించారు.

6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

పుట్లూరు : ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశానికి ఏప్రిల్ 21వ తేదీ పరీక్షలు నిర్వహించారు. వాటి ఫలితాలు గురువారం విడుదలైనట్లు స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఓబుల్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఇక్కడ పరీక్ష రాసిన విద్యార్థుల ఫలితాలను పాఠశాల నోటీసు బోర్డులో ఉంచినట్లు తెలిపారు.

నేడు వ్యవసాయ పనిముట్లు పంపిణీ

యాడికి : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా వ్యవసాయ పనిముట్ల పంపిణీ చేయనున్నట్లు ఏవో మహబూబ్ బాషా తెలిపారు. యాడికి, పెద్దవడుగూరు మండలాల రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజేస్తామన్నారు.

క్షయ నిర్ధారణ పరీక్షలు

ఉరవకొండ : రాకెట్ల పిహెచ్‌సిలో గురువారం వైద్యాధికారిణి పావని ఆధ్వర్యంలో నూతన పద్ధతిలో క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. గతంలో గళ్ల పరీక్ష లేదా ఎక్స్‌రే విధానంలో క్షయ వ్యాధిని నిర్ధారణ చేసేవారని ప్రస్తుతం స్కిన్ డిబి టెస్ట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విధానంలో సూది మందును చర్మపు పొరలో పంపి 48 గంటల్లో వచ్చే వాపు లేదా దద్దుర్లను బట్టి క్షయ వ్యాధిని నిర్ధారించ వచ్చన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ క్షయ వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ నాగరంగయ్య, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఎన్‌టిఎస్ కుళ్లాయమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

గుత్తి : మే డే సందర్భంగా మండలంలోని జక్కలచెరువు గ్రామ ఎస్సీ కాలనీలో గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్.ఎస్.పల్లికి చెందిన వైసిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు చంద్రగిరి రాధ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రజల కోసం తనవంతు సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సుంకన్న, బాబయ్య, సుధాకర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

విధులు బాధ్యతగా నిర్వహించాలి : జడ్జి

మాట్లాడుతున్న జడ్జి కాశీవిశ్వనాథాచారి

గుత్తి : విధులు బాధ్యతగా నిర్వహిస్తే గౌరవం దక్కుతుందని సీనియర్ సివిల్ జడ్జి ఎం.కాశీవిశ్వ నాథాచారి సూచించారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో గురువారం కార్మిక దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. బస్సులో ప్రయాణికులందరూ గమ్యం చేరాలంటే డ్రైవర్లదే బాధ్యత అన్నారు. కార్యక్రమంలో డిపో సూపరింటెండెంట్ ఎ.శ్రీపాద, న్యాయవాదులు ఎ.సూర్యనారాయణ, విసి.గంగాధర్‌కుమార్, కోర్టు లైజన్ ఎస్.సాధిక్‌వలి పాల్గొన్నారు.

బాల్య వివాహాన్ని ఆపిన అధికారులు

బ్రహ్మసముద్రం : మండలంలోని చెలిమేపల్లి గ్రామంలో 17 ఏళ్ల బాలిక వివాహ ప్రయత్నాలను ఆపినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ రామాంజనమ్మ, వీఆర్వో లక్ష్మన్న తెలిపారు. అధికారులు తెలిపిన వివరాలు.. చెలిమేపల్లి గ్రామానికి చెందిన బోయ ఆంజనేయ, మారెక్క దంపతుల కుమార్తె బోయ పల్లవి ఈమధ్యనే పదో తరగతి పాసైంది. దీంతో తల్లిదండ్రులు పెళ్లి చేయాలని సంకల్పించారు. ఈ సమాచారం అందుకున్న వివిధ శాఖల అధికారులు గురువారం బాలిక ఇంటి వద్దకు వెళ్లి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వివాహ నిశ్చయాన్ని రద్దు చేయించారు. అధికారుల వెంట అంగన్వాడీ కార్యకర్త మంజుల, ఆశా కార్యకర్త గౌరమ్మ, ఎఎన్ఎం పద్మ, జిఎంఎస్‌కె పుష్పవతి ఉన్నారు.

కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాలు

పుట్లూరు : మండలంలోని కిశోర బాలికల(11–18 ఏళ్ల మధ్య)కు జూన్ 10వ తేదీ వరకూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సిడిపిఒ భారతి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రతి సచివాలయంలో బాలికలకు విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, ప్యాడ్స్ వాడకం, భద్రత, హెల్ప్‌లైన్ నంబర్లు, తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. ఇందుకోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని, అందులో మహిళా సంరక్షణ కార్యదర్శి(కన్వీనర్), అంగన్‌వాడీ టీచర్, ఎఎన్ఎం, ఆశా వర్కర్, విఒఎ, వెల్ఫేర్ అసిస్టెంట్ ఉంటారన్నారు.

వైసిపి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఓబులేసు

పామిడి : వైసిపి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పామిడికి చెందిన సాకే ఓబులేసు ఎన్నికైనట్లు గురువారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. తనను నియమించినందుకు పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ చెన్నకేశవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధినేత జగన్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

రైతులు డ్రోన్ కోసం దరఖాస్తు చేసుకోండి

శింగనమల : రైతులు డ్రోన్ కోసం రైతు సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ సూచించారు. ఒక గ్రామంలో ఐదుగురు లేదా ఆరుగురు రైతులు ఒక గ్రూపుగా ఏర్పడి దరఖాస్తు చేసుకుంటే 80 శాతం రాయితీపై డ్రోన్ అందజేస్తామన్నారు. పూర్తి వివరాలకు రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలన్నారు.

క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

ఉరవకొండ: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో గురువారం ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. సీనియర్ క్రీడాకారులు జయకృష్ణ, సురేష్, దేవీప్రసాద్, ఉమర్ మాట్లాడుతూ బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్ క్రీడల్లో 30 రోజుల పాటు విద్యార్థులకు శిక్షణ ఇస్తామన్నారు. ఉదయం 6 నుంచి 8 గంటల వరకూ, సాయంత్రం 4:30 నుంచి 6:30 వరకూ శిక్షణ తరగతులు ఉంటాయన్నారు.

ప్రతిభావంత విద్యార్థులకు అభినందనలు

గుంతకల్లు : ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గురువారం పట్టణంలోని శ్రీశంకరా నందగిరి జూనియర్ కళాశాలలో డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్‌జెపిఎస్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణనాయుడు, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కసాపురం రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్, ప్రిన్సిపల్ వరప్రసాద్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయం అన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పేద విద్యార్థులను గుర్తించి అభినందించడం ప్రశంస నీయం అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు చొక్కా సునీల్ పాల్గొన్నారు.

ప్రతిభావంత విద్యార్థులను సన్మానించిన డివైఎఫ్ఐ నాయకులు